# భారత బిడ్డలు

శ్రీ. ఎం. కృష్ణమూర్తి పట్నాయకులు

[హత్య—ఆత్మహత్య—అత్యాచారం—వ్యభిచారం—యివి నిత్యకృత్యాలై పోయినవి. కూడుగుడ్డలకై హాహాకారాలు ఆగనిసముద్రఘోషై పోయినది. లక్షోపలక్షల జీవాల అకాల మరణాలు సర్వసామాన్యమై పోయినవి. నా దేశం—నా మాతృదేశం—నా ప్రియతమదేశం—భూతిలకమగు భారతదేశం—యీ సంక్షోభ వాతావరణంనుండి యెప్పుడు విముక్తి పొందుతుందో! రచయిత]

కన్ను గీటుతూ చూస్తున్నాడు. వికటాట్టహాసాన్ని చేస్తున్నాడు. ఒక్కొక్క మాట—ఒక్కొక్క హాసం—ములుకుల్లా తగులుతోంది. కన్నీరు విడిచిందామె. అయినా గతిలేదు. ఏం చేస్తుంది? బెంగెక్కిన హృదయంతో ఆ మిలటరీవాని వెనక మౌనంగా పోసాగింది!

ఆగదిలో ఏమీ లేదు. ఒక మంచం, చిన్న టేబిలు, రెండుకుర్చీలు తప్ప.

'అయితే సుభద్రా నాతో వచ్చావు కదూ! ఏదీ యిటుచూడు'

ఆమె ఒళ్ళు ఝల్లుమంది. రాక్షసుడులావున్న ఆ మిలటరీవాని బాహువుల్లో—పట్టుకై—తనొక పిల్లిలా నలిగి పోవాలి. అతని విషపు వాంఛలకు బలియైపోవాలి. ప్రాణ సమానమైన మానాన్ని ................ఆహా!

మనస్సులో ఆలోచనా తుఫాను చెలరేగి దుఃఖతరంగాలు పొంగి పొర్లాయి. జలజలా కళ్ళ వెంట నీళ్ళు కారసాగాయి. బిక్కమొగంతో తలెత్తి చూచింది.

ఆశ్చర్యం! ఆమెకన్నా అతడి కళ్లల్లో నీరు మించి కారుతోంది. ముఖం భిన్నమైంది. దీనంగా చూస్తున్నాడు.

ఇదిగో...గద్గదికచే యేదో చెప్పబోయి మాటాడలేక పోయాడు. పర్సులోంచి వందరూపాయల నోటుతీసి ఆమెకు అందించాడు. ఆమెలో చలనం లేనయింది. అది చూచి టేబిలుమీద నోటును పడేసి మళ్ళీ పర్సులోనికి చేయిపెట్టి తీసాడు. ఈసారి తీసింది. నోటుకాదు. ఓ యువతి ఫోటో ఆ ఫోటోను టేబిలుమీద పెట్టగానే అతడి దుఃఖానికి అంతులేక పోయింది. మాకూ ఆడదానిలా యేడ్చాడు.

ఇదంతా ఆమెకేమీ అర్థంకాక వెఱ్ఱిగా చూస్తూంటే అందుకున్నాడతడు చివరకు యెలాగో,

"ప్రపంచంలో ఆకలి ఓ ప్రచండ శక్తి సుభద్రా! దానికి తలవంచని వారు యెవరూ లేరు. చక్రవర్తి సైతం దానికి దాసోహం అనాలి." ఈ జగన్నాటకాన్ని యిన్నివిధాలుగా ఆడిస్తోంది యేది? అదే, ఆకలే!

ఈ క్షామపిశాచి స్వైరవిహారంలో ఆకలి జ్వాలలని తీవ్రప్రబలము అనివార్యమై పోయింది. వానిశక్తి నీకు నేను చెప్పనక్కరలేదు. నిత్యకళ్యాణం పచ్చతోరణాలతో సదా కలకలలాడుతూ పది మందితో నిండుంటే కుటుంబం విచ్ఛిన్నమై చెదరి మంటిగలసింది. ఆకలి హాహాకారాలు ఆకాశాన్ని అంటినా అయ్యో అనేవాళ్లయినా లేకపోయారు. చేయరానిపనులు ఆడరాని ఆటలు, చేసి ఆడినా జీవనయాత్ర దుర్లభమైంది.

నవయౌవనంలోనున్న అక్కవాళ్లు గురగురమన్నారు. అందచందాలుతో బొమ్మలావున్న అక్క......కూటికి యెంతపనైనా చేయాలిగదా!

'టంగ్ టంగ్' మని రూపాయలు విసరుతూ మిలటరీ వాళ్లు చేసిన అట్టహాసాలు మరచిపోగలమా!

అడుక్కుంటూ యీ ప్రళయ కాటకంలో నెగ్గుకురాలేక తల్లీ, తండ్రీ, తమ్ముళ్ళూ, చెల్లెళ్లు, ఈ ప్రపంచాన్ని వీడిపోలే యింకా కష్టాలు అనుభవించ టానికి మేము బ్రతికాము, ఈ తుచ్ఛజీవితం, యెం దుకు? ఈ పాపిష్టి జీవితాన్ని యింకా భగవంతుడు యెందుకు వుంచాడో!

మనకై కాక, ఒకరికై, వారిస్వార్థకై కరువు చేంటకి జడిసి, గతిలేక కడుపుకై ఆశచెంది, ఎదర్చ సైనిక వృత్తిలో ప్రవేశించాను. భారత దేశానికి బానిసత్వంలో ఇంకా వుండి సహాయబడ్డాను. తెల్లబాబుల సేవకై కుదిరాను.

నా భారతమాత నా హృదయ ఫలకంలో నా కెప్పుడూ కనబడుతూంటూంది. కన్నీరు విడు స్తాను. బానిస బంధాలతో — అతి నిర్భాగ్యదశలో

ఆయుర్వేద వైద్యనిలయం - వారి
"లూకోరియాక్యూర్"
అమృత కుసుమరోగనివారిణి.
స్త్రీలకు తరుచు సంభవించు శ్వేతరక్త ప్రదరరోగములకు, బహిష్టు నొప్పులకు దివ్యౌషధమని 10 సం॥ అనుభవముచే చెప్పగలుగు చున్నాము. ఇంకను దీనిని సేవించుటవలన ఇతర గర్భాశయ వ్యాధులను కూడ నిర్మూలించి వంధ్యత్వమును తొలగించును. అనేక మంది దీర్ఘరోగులకు వాడి గుణము కనుగొన బడిన ఆయుర్వేద ఔషధము.
50 మాత్రల ప్యాకెట్లు—వెల రు. 2-8-0.
ప్యాకింగు పోస్టేజి అదనము,
ఆయుర్వేద వైద్యనిలయం
రామానాయుడుపేట, మచిలీపట్నం.
అన్ని మందుల షాపులలోనూ దొరకును.

ఆమె వుండడంచూస్తే నాగుండె ముక్కలై పోతుంది. అయినా ఏం చేస్తాను? ఆకలి మహాకానిదేసుమా!

'అక్కా ఒక్క గంజి చుక్క!' ఇప్పటికీ నా చెవిలో గింగురుమంటోంది నే అన్న ఈవాక్యం.

సకల సంపదలు పోయినా, అందమనే సంపద స్త్రీత్వం, కలిగి యుండడం మనఅక్కని...ఆ రాక్షసులు యింతదయ............

పువ్వులాంటిఆ క్క వాళ్ళవిషవాంఛలకు లోనై నలిగి, వాడి, చివరకు యీ లోకాన్ని వీడి పోయింది.

పరమపవిత్రమైన భారత రమణి నేడిలా పాడైపోతుంది. ఆకలి, ఆకలి, ఆకలి!!

గతిలేక యీబానిసపనిలో ప్రవేశించి కొన్నాళ్ళయింది. భగవంతుని దయవలన గాబోలు ఓ వున్నత వుద్యోగి కాగలిగాను. సుభద్రా వింటున్నావు కదూ? నిన్ను చూస్తే నా హృదయం ద్రవించి పో తూన్నది. ప్రాణం పోయినా సరే మానాన్ని నాశనం చేయకు. స్త్రీకి మానం ప్రాణం దాన్ని సంరక్షించుకో......

నిన్ను నేను మొదట పరీక్షించడానికి ప్రేయసీ మొదలైన కఠోరవాక్యాల్ని అన్నాను. అగని నటన చేసాను. నా తప్పుక్షమించు సోదరి. గంజిచుక్కకై గతిలేక అనాథయైన—కళంకిణియైన— అక్కను తలచేటప్పుడు నా కంట్లో సహస్రసదూబాలతో పొడిచినట్లవుతుంది. ఆ అభాగ్యపు అక్క అభాగ్యదశ యెవ్వరికీ వద్దు. ఎప్పటికీ వద్దు, ఇదిగో ఆ అభాగ్యపు సోదరి చిత్రం యీ టేబిలుపై నున్న ఫోటోయే!

ఇకమరి మాట్లాడ లేకపోయాడతడు. పర్సులోవున్న మరొక వందరూపాయల నోటునుతీసి మొదటి దానితో రెండూ ఆమె చేతిలో పెట్టాడు.

అంతలో నౌకరు భోజన సామగ్రి తెస్తే అవి తీసుకొని ఆమె ఒడిలో వేసేసి ఆ చోటునుండి గబగబ వెళ్ళిపోయాడు.

అది గాంచి ఆమె తెల్లబోయి చూడసాగింది.